
క్లుప్తంగా

ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాలాజీనాయక్



మఠంపల్లి : మండలంలోని గుర్రంబోడుతండాకు చెందిన హైకోర్టు అడ్వకేట్, భూపరిరక్షణ సమితి అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీనాయక్ ఆలిండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబీఎస్ఎస్) రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ రాజునాయక్ తనకు నియామక ఉత్తర్వులు అందజేసినట్లు శుక్రవారం ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. బంజారాల అభివృద్ధికి తాను కృషి చేస్తానన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా వెంకటేశ్వర్లు



మునగాల : మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిట్టు వెంకటేశ్వర్లు పార్టీ మునగాల మండల కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మునగాలలోని మండల పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య చేతుల మీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై న మ్మకం ఉంచి తనకు పార్టీ మండల కార్యదర్శిగా నియమించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ నిరంజన్‌కు సన్మానం



డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ నిరంజన్‌ను సన్మానిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

చిలుకూరు : ఈ నెల 30వ తేదీన పదవి విరమణ పొందనున్న డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ నిరంజన్‌ను చిలుకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డాక్టర్లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిలుకూరు పీహెచ్‌సీకి నిరంజన్ చేసిన సేవలను డాక్టర్లు కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్లు సుశీల, ప్రియాంక, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎమ్ఎల్‌హెచ్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా నగర సంకీర్తన



నగర సంకీర్తనలో మహిళల కోలాటం

కోదాడరూరల్ : భగవాన్ సత్యసాయిబాబా 99వ జయంతిని పురస్కరించుకొని శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలోని వీధుల్లో మహానగర సంకీర్తనను కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు.. కోలాటాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సత్యసాయి భక్తి గీతాలు ఆలపిస్తూ సంప్రదాయ నృత్యాలు చేశారు.

హిందువుల ఐక్యతకు రథయాత్ర



రథయాత్రలో పాల్గొన్న గడ్డిపల్లి గ్రామస్తులు

గరిడేపల్లి : హిందువుల ఐక్యత కోసం ధర్మ జాగరణ సమితి తెలంగాణ ఆధ్వర్యంలో హిందూ చైతన్య రథయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ సమితి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ బంటు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు గడ్డిపల్లి, మర్రికుంట, రాఘవపురం, పొనుగోడు గ్రామాల్లో రథయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బచ్చు సైదులు, సలిగంటి నాగయ్య, పిట్టల రాజలింగం, బెక్కం మధు, జానయ్య, వెంకటేశ్వర్లు, చంద్రకళ, సరోజనమ్మ, మాలధారులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 23వ తేదీన జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ కోరారు. శుక్రవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగలు గత 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఈ సమ్మేళనానికి మాదిగలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య, మల్లయ్య, సైదులు, ఉపేందర్, వెంకన్న, రామకృష్ణ, చంద్రయ్య, కాంతయ్య, రాజేష్, వెంకటేశ్వర్లు, భిక్షం, గోపాల్ ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ కుమార్

నడిగూడెం : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అటవీశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి పి.సతీష్ కుమార్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎస్‌డి.ఇమామ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు ఉన్నారు.



నడిగూడెం : బాలికల గురుకుల పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి సతీష్

మధ్యాహ్న భోజనం తనిఖీ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ లావణ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట కార్యదర్శి గిరిజాకుమారి తదితరులు ఉన్నారు.

సర్వే డేటా ఎంట్రీ పరిశీలన..

హుజూర్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను ఎంపీడీఓ లావణ్య శుక్రవారం పరిశీలించారు. తప్పులు దొర్లకుండా డేటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఆమె వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మోతె : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఇన్‌చార్జ్ మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మోతె మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

గురుకులంలో మధ్యాహ్న భోజనం తనిఖీ

చిలుకూరు : మండలంలోని నారాయణపురం పరిధిలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ ధృవ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణ, బియ్యం, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆర్ఐ మంత్రిప్రగడ సీతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్: బూరుగడ్డలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

దిర్శించర్ల జెడ్పీహెచ్ఎస్‌లో..

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్లలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంపీఓ హరిసింగ్ మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సరఫరా అవుతున్న బియ్యం, విద్యార్థుల భోజనం మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. శ్రీదేవి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి రమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామాలయంలో రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ పూజలు



రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్‌కు శేషవస్త్రాన్ని అందజేస్తున్న ఆలయ ఈఓ కొండారెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణంలోని రామాలయంలో శుక్రవారం దేవాదాయ శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ వైద్యం కృష్ణమూర్తి శర్మ, విజయలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఆయనకు పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు, నీరాజన మంత్రపుష్పం అనంతరం స్వామి వారి ప్రసాదం, శేష వస్త్రాన్ని ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి వారికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, స్థానాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డికి నాయకుల నివాళి



వెంకటరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి తండ్రి చిన్న వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన దశదిన కర్మలో పలువురు నాయకులు పాల్గొని వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, నర్సింహారెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

రాములమ్మ మృతి బాధాకరం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

మునగాల : మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు తల్లి రాములమ్మ మృతి బాధాకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం కొక్కిరేణిలో రాములమ్మ మృతదేహంపై ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాములును పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, నందిగామ సైదులు, రేఖ లింగయ్య, మాజీ సర్పంచ్ రావులపెంట బ్రహ్మం, వట్టెపు చినసైదులు, కట్టెల వీరయ్య ఉన్నారు.



రాములమ్మ మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పిస్తున్న సీపీఎం నేతలు

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

మఠంపల్లి : మండలంలోని పలు ఉన్నత పాఠశాలల విద్యార్థినులు ఇటీవల మెదక్, పెద్దపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. శుక్రవారం ఎంఈఓ వెంకటాచారి వారిని స్థానిక ఎంఆర్‌సీలో సన్మానించి అభినందించారు. అండర్-17 విభాగంలో వరదాపురం హైస్కూల్ విద్యార్థిని మల్లీశ్వరి, అండర్- 14 విభాగంలో హర్షిత, బీల్యానాయక్‌తండా హైస్కూల్ విద్యార్థిని జయ, మఠంపల్లి మాంట్ ఫోర్డు హైస్కూల్ విద్యార్థినులు బి.హర్షిత, ఐ.హర్షిత, యశ్వంతి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీడీ ఎస్.వెంకటేశ్వరరావు, పీఈటీలు నరేష్, వీరాస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందన

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహించిన మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో శ్రీసాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ బుస్సా సులోచన అభినందించారు. వీరయ్య, సైదులు, హర్ష, రాంబాబు, లక్ష్మి, రమ్య, వైదేహి, మల్లిక, కరుణ, రజియా, నాగమణి, వీరకుమారి, దీన, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు జెడ్పీహెచ్ఎస్‌లో..

చిలుకూరు : మండల కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో ఇంగ్లిష్, తెలుగు మీడియంలో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థులను శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాములోరికి లక్ష తులసి పూజ

హుజూర్‌నగర్ : కార్తీక మాసం సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని రామాలయంలో శుక్రవారం స్వామివారికి లక్ష తులసి పూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రాతః కాలార్చన చేశారు. అనంతరం లక్ష తులసిని పురవీధులలో మేళ తాళాలతో ఊరేగించి ఆలయానికి చేర్చారు. శ్రీవేణుగోపాలస్వామి, గోదాదేవి మూలమూర్తులకు పంచామృతాలు, పంచసూక్తులతో అభిషేకం చేసి పట్టువస్త్రాలు, పూలు, తులసిమాలలతో అలంకరించి మండపంలోని భద్ర పీఠంపై అధిష్ఠింపజేసి లక్ష తులసి అర్చన జరిపారు. కాగా, ఇక్కడ ప్రతి ఏటా రైతు మహిళా భక్త బృందం లక్ష తులసి పూజ జరిపించడం ఆనవాయితీ. కార్యక్రమంలో ఆలయ ఈఓ కొండారెడ్డి, అర్చకులు నరసింహాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, భాస్కరాచార్యులు, దామోదరాచార్యులు, ఎంవీఎస్ అచార్యులు, జగన్నాథచార్యులు, భక్తులు పిచ్చమ్మ, వెంకటరామమ్మ, కోట లక్ష్మీపార్వతి, సూర్యప్రకాష్‌రావు, అశోక్, అరవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



లక్ష తులసి పూజ నిర్వహిస్తున్న పూజారులు

ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీవైఎల్, పీఓడబ్ల్యూ నాయకులు

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలని పీవైఎల్ జిల్లా నాయకుడు, పీఓడబ్ల్యూ డివిజన్ కన్వీనర్ చందనలక్ష్మి డిమాండ్ చేశారు. ఈమేరకు ముద్రించిన ఉద్యమ వాల్ పోస్టర్‌ను శుక్రవారం నేరేడుచర్లలో పీవైఎల్ ఆధ్వర్యంలో వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రైవేటు హాస్పిటల్‌ల దోపిడీని అరికట్టాలని కోరారు. నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న ఆస్పత్రుల సిబ్బందిని భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఉబ్బపల్లి సైదులు, రజాక్, మాతంగి విజయ్, పీడీఎస్‌యూ నేత రెడ్డిపల్లి విజయ్‌కుమార్, పీఓడబ్ల్యూ డివిజన్ ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మా, ప్రధాన కార్యదర్శి పావని, శ్యామల, మరియమ్మ, సత్తెమ్మ, ఫాతిమా, కిష్టమ్మ, దుర్గమ్మ, సుజాత, కమలమ్మ, లక్ష్మమ్మ ఉన్నారు.

ధాన్యం అమ్మకానికి అష్టకష్టాలు



మోతె : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం కాంటాలు వేయాలంటే ప్రభుత్వం నిర్దేశించిన 17 లోపు మ్యాచర్ రావాలని చెబుతున్నారు. కానీ ఉదయం వేళ ఎండ ఉండకపోవడంతో ధాన్యం ఆరడం లేదు. రాత్రి వేళ తీవ్రమైన చలి ఉంటోంది. అయినా కాంటాల వేస్తారేమోనని ఆశతో రాత్రి సమయంలో కూడా ధాన్యం రాశుల వద్దే కాపలా కాస్తున్నాం. తేమ శాతంలో మార్పులు చేయాలి.

– గుండెబోయిన వీరమల్లు, రావిపహాడ్

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన అవసరం

చిలుకూరు : ప్రతిఒక్కరికీ సైబర్ నేరాలపై అవగాహన అవసరమని ఎస్ఐ సురభి రాంబాబు అన్నారు. శుక్రవారం చిలుకూరు మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణ, షీటీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు పెట్టవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెచ్ఎం లక్ష్మమ్మ, కళా బృందం సభ్యులు యల్లయ్య, గోపయ్య, నాగార్జున్, గురులింగం, చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ రాంబాబు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నడిగూడెం : మండల కేంద్రంలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున శనివారం ఉదయం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కె.సైదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీవి బీఆర్ఎస్ విధానాలే

గరిడేపల్లి : బీఆర్ఎస్ విధానాలనే కాంగ్రెస్ పార్టీ అమలు పరుస్తుందని సీపీఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ అన్నారు. సూర్యాపేటలో ఈ నెల 29న జరిగే సీపీఎం జిల్లా మహాసభల పోస్టర్‌ను శుక్రవారం మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నిమ్మల మౌనిక, కిరణ్, ఆదిలక్ష్మి, స్వాతి, గుడుపు నారాయణమ్మ, రజియాబేగం, పటాన్ భాష, రోశమ్మ, కిరీటమ్మ, రేపూరి సత్యం, జి.కుమారి, ప్రశాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

29న సీపీఎం బహిరంగ సభ

నడిగూడెం : సూర్యాపేటలో ఈ నెల 29న నిర్వహించనున్న సీపీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. ఈమేరకు శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఎస్కె.లతీఫ్, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, యల్లయ్య, పాండు, సురేష్, పాల్గొన్నారు.

ఆలయంలో పంచామృతాభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సహస్రనామ కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, సహస్ర కుంకుమార్చన, ఆరాధన, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, మంగళశాసనం, గోమాతకు పూజ నిర్వహించారు. ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం

చిలుకూరు : మండలంలోని రామాపురం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గ్రామం నుంచి కోదాడకు వెళ్లే రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం చేయిను దుండగులు ధ్వంసం చేశారు. ఈ ఘటనను గ్రామస్తులు ఉదయం చూడడంతో విషయం బయటకు వచ్చింది. కాగా, ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పలువురు గ్రామస్తులు, టీడీపీ నాయకులు కోరుతున్నారు.



ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులను శిక్షించాలి

మునగాల : చిలుకూరు మండలం రామాపురం (కట్టకొమ్ముగూడెం)లో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మునగాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇలాంటి దుచర్యలకు పాల్పడడం అత్యంత బాధాకరమన్నారు. ఇటువంటి ఘటనలను ప్రతిఒక్కరూ పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ఖండించాలని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సత్యనారాయణ కోరారు.

ఎంజేఎఫ్ జిల్లా అధికార ప్రతినిధిగా పల్లెల లక్ష్మణ్

మోతె : ఎంజేఎఫ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధిగా మోతె మండల కేంద్రానికి చెందిన పల్లెల లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈమేరకు ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్, జిల్లా అధ్యక్షుడు మొలుగూరు వెంకయ్య నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు లక్ష్మణ్ గురువారం విలేకరులకు తెలిపారు.

మత్తుకు బానిసైతే జీవితం ఆగం

చిలుకూరు : యువత మత్తుకు బానిసైతే జీవితం ఆగం అవుతుందని తెర సాంస్కృతిక కళా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం చిలుకూరు పరిధిలోని కవితా జూనియర్ కళాశాలలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలతో కలిగే అనార్థాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చదువుపై శ్రద్ధ చూపాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మాదాల శ్రీధర్, ప్రిన్సిపాల్ రఘు, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు నేర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, చేపూరి కొండల్, రాష్ట్ర కమిటీ సభ్యుడు యడవెల్లి శ్రీకాంత్, అనంతుల రాము, కడారు రాము, జక్కుల సందీప్, లింగరాజు, బూర సైదులు, వీరయ్య, భరత్, మహేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాలలు ఐక్యత చాటాల్సిన సమయమిదే



మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : మాలల ఐక్యత చాటి చెప్పాల్సిన సమయం వచ్చిందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో నిర్వహించిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశంలో మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. హైదరాబాద్‌లో డిసెంబర్1 న జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బెంజిమెన్, రాములు, దయాకర్, శీను, సావిత్రి, పున్నయ్య, ఇర్మియ, ఇమ్మానియేల్, ఏసురత్నం, సైదులు, రాజు, భాస్కర్, అరుణ్, నరసింహారావు, రాము, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

కోదాడరూరల్ : సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పశువులకు టీకాలను తప్పనిసరిగా వేయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా కోదాడలో పశు ఔషధ బ్యాంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పశువైద్య అధికారుల సూచనలు, సలహాలు తీసుకుంటూ పశువుల పెంపకందారులు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య, కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, మండల పశువైద్యాధికారులు డాక్టర్లు వీరారెడ్డి, శ్రీనివాస్, బి.మమత, బి.మధు, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది సాయికృష్ణ, ఖాన్, చిరంజీవి రాజు, గోపాలమిత్రలు, వ్యాక్సినేటర్లు పాల్గొన్నారు.



గాలికుంటు నివారణ టీకా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

మట్టపల్లిలో నారసింహుని నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ ప్రహ్లాద యోగానంద శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు శుక్రవారం విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, నిత్యహోమం, మూలవిరాట్ స్వామికి పంచ సూక్త విధానంగా పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం నూతన పట్టు వస్త్రాలతో స్వామివారిని, అమ్మవార్లను అందంగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం రక్తికట్టించారు. కల్యాణ తంతులో భాగంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ఋత్విగ్వరణం, రక్షాబంధనం, మధుపర్కపూజ, మాంగల్యధారణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా లక్ష కుంకుమార్చన



కుంకుమను తీసుకొస్తున్న మహిళలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీపార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం లక్ష కుంకుమార్చనను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమను ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము, అమ్మవారికి అభిషేకం, నవగ్రహ, గణపతి, రుద్రహోమం చేశారు. లలిత, శివ సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించారు. తదుపరి నీరాజన మంత్రపుష్ప ం, భక్తులకు అన్నప్రసాద వినియోగం గా వించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి, తంగెళ్లపల్లి పుల్లాచారి, రమణాచారి దంపతులు, కీత మల్లికార్జున్, చిన్నం సురేశ్, కంచర్ల అరవింద్ రెడ్డి, కంచర్ల శ్రీనివాసరెడ్డి, అశోక్ పద్మావతి, సరిత, పద్మ, అర్చకులు రవి శర్మ, సుబ్రహ్మణ్యశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు శుక్రవారం ఈఎంఆర్ రియల్ ఎస్టేట్ గ్రూప్ ఎండీ షఫీ మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, మిత్రమండలి సభ్యులు చలిగంటిరామారావు, వేనేపల్లి శ్రీనివాసరావు, మురళీధర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, నిజాం తదితరులు ఉన్నారు.

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయం ఆవరణలో శుక్రదాతల సహకారంతో అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి తెలిపారు. దాతలు గురుస్వాములు వల్లోజు వెంకన్న, కుపిరెడ్డి నవీన్‌రెడ్డి గురుస్వామి, కొమ్ము ఈదారావు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.